


# కరపత్రం

SINCE 2014

బుధవారం అక్టోబరు 22 2025 | సంపుటి : 2 | సంచిక : 19 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

» విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం
» అమరులను సంస్మరించుకోవడం మన విధి
» అమరుల  కుటుంబానికి అన్ని విధాలుగా అండ
» నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
» మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
» ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
» సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
» పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి


**హైదరాబాద్,అక్టోబర్21 :**
పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్  డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.



## బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

⊙ కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్
⊙ ముగిసిన నామినేషన్ల పర్వం

**హైదరాబాద్,అక్టోబర్ 21 :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు.
2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.



## బంగాళా ఖాతంలో అల్పపీడనం

తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు

**హైదరాబాద్,అక్టోబర్ 21 :**
తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు,



2లో..

## పోలీస్ క్రికెట్ టీమ్‌కు ఫైటిల్

**హైదరాబాద్,అక్టోబర్ 21 :**
ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ ని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. అక్టోబర్ 9,10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో టాలి వుడ్ టీం పై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది.

## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

» దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా
» ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్
» ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ



**హైదరాబాద్,అక్టోబర్ 21 :**
పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మిగతాద్ది 2 లో

## ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి

» ఆసుపత్రి నిర్మాణం తరవాత పూర్తిస్థాయి స్టాఫ్
» మంత్రి  పొన్నం ప్రభాకర్ వెల్లడి



**సిద్దిపేట,అక్టోబర్21 :**
హుస్నాబాద్‌ను ఆరోగ్యరంగంలో నెంబర్ వన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఎనిమిది మంది వైద్యులు పనిచేస్తున్నారని, కొత్త భవనం పూర్తి కాగానే 38 మంది డాక్టర్లు విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సుమారు 82 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునాతన సదుపాయాలతో కూడిన 250 పడకల హాస్పటల్ నిర్మాణం జరుగుతోంది.

మిగతాద్ది 2 లో



## బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు

- ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం
- చిన్నకంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం
- ప్రజారోగ్యం విస్మరించి.. బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

2 లో

**హైదరాబాద్,అక్టోబర్ 21 :**
పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్ లా మారిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే.. బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్ధ పాలనకు నిదర్శనమిదీ అని అన్నారు. కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

## దక్షిణాఫ్రికాలో కామారెడ్డి వాసి అనుమానాస్పద మృతి



2లో

**కామారెడ్డి,అక్టోబర్21 :**
దీపావళి రోజు దక్షిణాఫ్రికాలో తెలంగాణ వాసి మృతిచెందాడు. కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస్ (32) అనుమానాస్పదస్థితిలో మరణించాడు.

## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన బిఆర్ఎస్

» కేబినేట్‌లో జరగని విషయాలపై దుష్ప్రచారం
» దండుపాళ్యం బ్యాచ్ అంటూ విమర్శలా
» హరీష్  రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి



2లో..

**హైదరాబాద్,అక్టోబర్ 21 :**

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

మొదటిపేజీ తరువాయి

గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎస్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం.

ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

## పోలీస్ క్రికెట్ టీమ్‌కు పైటిల్

మొదటిపేజీ తరువాయి

విన్నర్ టీమ్ కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్ కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ సీవీ ఆనంద్ కు నేడు సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బంగాళా ఖాతంలో అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి

దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది.

గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

## దక్షిణాఫ్రికాలో కామారెడ్డి వాసి అనుమానాస్పద మృతి

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళ్తే.. భిక్కనూర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస్ కొన్నేళ్ల క్రితం ఉపాధి కోసం దక్షిణాఫ్రికాకు వలస వెళ్లాడు. అక్కడ బోరింగ్ డ్రిల్లర్, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే సోమవారం నాడు చెట్టుకు వేలాడుతూ విగతజీవిగా ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో తెలంగాణలోని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. తమ కొడుకు మృతిపై అనుమానాలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా, మృతునికి భార్య నవిత, కూతురు లాస్య, కొడుకు నిహాల్ ఉన్నారు.

## ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

హుస్నాబాద్‌లో నర్సింగ్ కాలేజీ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మహాసముద్రం గండి పనులు టూరిజం అభివృద్ధి కోసం వేగంగా కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది. రైతులు అందరూ సహకరించాలని కోరుతున్నాను అని తెలిపారు. ఇక మహిళా సంఘాల అభ్యున్నతికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా 13 రకాల వస్తువులతో కూడిన స్టీల్ పాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 'ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్టక్చర్.. అన్ని రంగాల్లో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు

మొదటిపేజీ తరువాయి

చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. వాహన అద్దె బిల్లులు హైదరాబాద్‌లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు.

కమీషన్లు ఇవ్వడం లేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా అని నిలదీశారు. యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అ÷-దదె వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్‌లు తీసేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పేదల ఆరోగ్యంపై రేవంత్‌కు శ్రద్ధ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని మండిపడ్డారు. శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖానను హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయి, వైద్య పరికరాలు పనితీరు, వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జీతాలు అందుతున్నాయా అని సిబ్బందిని అడగడంతో.. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని తమ కష్టాలను హరీశ్ రావుతో చెప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ బస్తీ దవాఖానలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదని చెప్పారు. గ్రీన్ చానల్ మాటలకే పరిమితమయిందని విమర్శించారు. ఈహెచ్ఎస్ కింద బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. బిల్లులను పెండింగ్ పెట్టడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్తీ ప్రజలకు తమ గడప దగ్గరే వైద్యం అందించాలనే ఉద్దేశంతో.. నాడు కేసీఆర్ గారు రాష్ట్రం మొత్తంలో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో 110 రకాల మందులను, 134 రకాల టెస్టులను ఉచితంగా చేసేవారు. కానీ 22 నెలల కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాలకే సుస్తీ పట్టుకున్నది. లింగంపల్లిలో ఉన్న బస్తీ దవాఖానా సిబ్బంది తమకు 5-6 నెలల నుండి జీతాలు రావడం లేదని బాధపడుతున్నారు. నిత్యావసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. రేవంత్ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. సీఎం రేవంత్ రెడ్డి కొత్త వైన్ షాపుల అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాదని విమర్శించారు. దరఖాస్తులు తక్కువ వచ్చాయని వారం రోజులు గడువు పెంచిందని మండిపడ్డారు. మద్యం దుకాణాల మీద, ఆదాయం మీద ధ్యాస తప్ప ప్రజల ఆరోగ్యం శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్ ఎందుకు రావడం లేదని, బస్తీ దవాఖానలో మందులు ఎందుకు లేవని నిలదీశారు. బస్తీ దవాఖానల సిబ్బందికి జీతాలు ఎందుకు వస్తలేవన్నారు. ఒక్కరోజైనా రివ్యూ చేశావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మద్యం దుకాణాల గురించి తప్ప గరీబ్ వాళ్ల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చినంక నల్లా నీళ్ళకు బిల్లులు వేసి పైసలు కట్టాలి అంటున్నరు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలె. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తేనే బస్తీ దవాఖానాలు బాగుపడతాయి.

## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ బిఆర్ఎస్ నేత హరీష్ రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలని, ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలన్నారు. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## తిరుపతి గోశాలలో గోవుల మృతి

### ఆరోపణలపై వివరణ కోరుతూ భూమనకు నోటీసులు

వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

మొదటిపేజీ తరువాయి

బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷-లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోలీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

## దీపావళి నాడు విషాదం

### బైకర్‌ను ఢీకొట్టిన కారు..బాలుడు మృతి

రంగారెడ్డి జిల్లా నార్సింగి మండలంలోని పుప్పాలగూడ అల్కాపూరీ కాలనీలో సోమవారం రాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. టపాసులు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వస్తున్న తండ్రికొడుకుపై వేగంగా దూసుకొచ్చిన కారు బీభత్సం సృష్టించింది. పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన వ్యక్తి తన కుమారుడు కుశల జోయల్‌తో కలిసి బైక్‌పై ఇంటికి వస్తుండగా, ఎదురుగా వచ్చిన కారు బైక్‌ను ఢీ కొట్టింది. వేగంగా ఢీకొనడంతో బాలుడు రోడ్డుపై పడిపోగా, అదే కారు అతనిపై నుంచి దూసుకెళ్లింది. తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. తక్షణమే స్థానికులు స్పందించి, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

# టిఆర్టి కాలనీలో ఎటు చూసినా చెత్తకుప్పలే..!







⊙ జిడబ్ల్యూఎంసీ సిబ్బంది నిర్లక్ష్యం..!
⊙ ఎక్కడ చెత్త అక్కడే.. తొలగించాలని కోరుతున్న కాలనీ వాసులు

**కరపత్రం ప్రతినిధి వరంగల్, అక్టోబర్ 20**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ లేబర్ కాలనీ, టిఆర్టి కాలనీ ప్రాంతం ప్రస్తుతం ఎటు చూసినా చెత్తకుప్పలతో.. దర్శనమిస్తున్నాయి. వీధి వీధి, మూల మూలల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఊపిరి పీలవలేని పరిస్థితి నెలకొంది. చెత్త వాహనాలు రెండు మూడు వారాలుగా రాకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త సేకరించాల్సిన జిడబ్ల్యూఎంసీ సిబ్బంది ఇటువైపు రాకపోవడంతో దుర్వాసన లేచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని కఠిన నిబంధనలు పెట్టినప్పటికీ, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి నియంత్రణలో లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలువురు ప్రతిరోజూ ఇళ్ల చెత్తను టిఆర్టి కాలనీ వీధుల్లోనే వేస్తుండటంతో కాలనీ మొత్తం చెత్తమయం అవుతోంది. చెత్త కుప్పల మధ్య దోమాలు, ఈగలు విస్తరిస్తుండగా, వీధికుక్కలు, పందులు సంచరిస్తూ పరిసరాలను మరింత అపరిశుభ్రంగా మారుస్తున్నాయని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల వలన పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక డ్రైనేజ్ సమస్య మరింత తీవ్రంగా ఉంది. కాలువల్లో మురుగు నీరు జామ్ అయి రోడ్లపైకి వచ్చి నిలిచి దుర్వాసనతో పాటు దోమలు విస్తరిస్తున్నాయని వారు చెబుతున్నారు. కొన్ని ఇళ్లలోకి మురుగు నీరు చేరడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. 15 రోజులుగా చెత్త వాహనం ఒక్కసారి కూడా రాలేదు. ఎన్నికల సమయంలో వచ్చిన ప్రజా ప్రతినిధులు ఇప్పుడు కానరావడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. జిడబ్ల్యూఎంసీ అధికారులు, మేయర్ గుండు సుధారాణి ఈ సమస్యను గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, కాలనీవాసులు కోరుతున్నారు. "చెత్త వాహనాలను నియమితంగా పంపించి, కాలనీని శుభ్రంగా ఉంచాలని, డ్రైనేజ్ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత అందించిన యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్

» 50 కేజీల బియ్యం అందజేత




**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, అక్టోబర్ 21**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని ఇల్లంతకుంట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మారేపల్లి రాజకుశయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ మంగళవారం వారి నివాసానికి చేరుకొని, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. తాను, పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గంగారం మహేష్ మాట్లాడుతూ.. ఇల్లంతకుంట గ్రామంలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా తన వంతు సహాయంగా ఒక అమ్మకు ఒక కొడుకుగా ఒక అక్కకు ఒక తమ్ముడిగా ఒక చెల్లెకు ఒక అన్నగా ఒక తమ్మునికి ఒక అన్నల ఇల్లంతకుంట గ్రామం ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని వారన్నారు. ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ప్రతి కష్టంలో తన వంతు సహాయంగా ఏ సాయం అయినా చేస్తానని మహేష్ అన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు.

# దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
దీపావళి పండుగను పురస్కరించుకొని, ఓరుగల్లు ప్రజలకు, మిత్రులకు, కుల బాంధవులకు, శ్రేయోభిలాషులకు కాంగ్రెస్ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మణి ద్వీప ఫ్యాషన్ ఎన్ డిజైనర్ స్టూడియో అధినేత నకరకంటి మోహన్ గౌడ్ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంతి చీకటిని పారద్రోలడమే కాకుండా, జ్ఞానం సత్యం యొక్క విజయానికి ప్రతీక గా నిలుస్తుందని, చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని, సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ యొక్క విశిష్టత అని తెలిపారు. జీవానికి



సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని అన్నారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందని వెల్లడించారు. మనం పయినించే ప్రగతి పథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని మోహన్ గౌడ్ ఆకాంక్షించారు. పటాకులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ.. చిరు దివ్వెల వెలుగుల మధ్య దీపావళి పండుగను ఉత్సాహంగా, అనందంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

# బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో.. ఘనంగా దీపావళి వేడుకలు



**కరపత్రం ప్రతినిధిసేఫ్ బ్యూరో, అక్టోబర్ 21**
దీపావళి సందర్భంగా, హైదరాబాద్, కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో సాంప్రదాయ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.
శాంతి, అందరి శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులను కోరుతూ ఈ వేడుకను భక్తి, ఉత్సాహంతో నిర్వహించారు. ఉమా బిరాదర్, కృష్ణవేణి, ప్రియ, ప్రభు, సునీల్ కె, రాజ్ కుమార్, శ్రీనివాస్ గుప్తా, నరేష్ మరియు ఇతరులు సహా బజరంగ్ సేన తెలంగాణ సభ్యులు, మద్దతుదారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ ఆనందకరమైన దీపాల పండుగ సందర్భంగా పాల్గొనేవారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఐక్యత, పండుగ స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా, శ్రీ ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు తెలంగాణ ప్రజలకు తన హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం నిజమైన సారాన్ని ప్రతిబింబిస్తూ, ఐక్యత, సామరస్యం, సమాజ సేవ స్ఫూర్తితో పండుగను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సామూహిక పురోగతి, సామాజిక సామరస్యం మరియు రాష్ట్రం, దేశం యొక్క నిరంతర శ్రేయస్సు కోసం ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.

# పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి

» అగ్రవర్ణాల కుట్రలో భాగంగానే పూలే విగ్రహంపై దాడి
» దీని వెనుక ఉన్న దోషులను ఎంతటి వారైనా వదలద్దు
» వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 21**
వరంగల్ ఉర్సు కరీమాబాద్ సెంటర్ లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని నిన్న రాత్రి కొంతమంది దుండగలు ధ్వంసం చేయగా.., మంగళవారం బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు ఆ ప్రదేశానికి వెళ్లి



పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. మూడు శతాబ్దాల క్రితమే వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప త్యాగశీలైనటువంటి జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది దుండగలు విధ్వంసం చేయడం బాధాకరమని, బీసీ ఉద్యమం ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులే వెనుక ఉండి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తులను గుర్తించి పోలీస్ లు కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే కొత్త పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీసీ జేఏసీ ఉపేక్షించదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, జేఏసీ సభ్యులు కురుమిళ్ల శ్రీనివాస్ గౌడ్, చాగంటి రమేష్, సమ్మయ్య, పూజారి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ అలీముద్దీన్ కు 'ఉత్తమ శిక్షణ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్' అవార్డు

**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, అక్టోబర్ 21**



బర్కత్ పుర లోని అవంతి విద్యాసంస్థల్లో శిక్షణ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మొహమ్మద్ అలీమొద్దీన్ వివిధ బహుళజాతి కంపెనీలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంలో చేస్తున్న అత్యుత్తమ కృషికి ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ శిక్షణ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ అవార్డుతో సత్కరించారు. హైదరాబాద్ లోని టీ-హబ్ లో ఐకాన్ నిర్వహించిన 'కోహెర్ట్ లీడర్ షిప్ కాన్ క్లేవ్ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో అలీముద్దీన్ కు ఈ అవార్డును ప్రధానం చేశారు. విద్యార్థులకు ఉపాధిని పెంపొందించడంలో ఆయన అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.

# హనుమాండ్ల ఝాన్సీమ్మ ను కలిసి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపిన తెలిపిన పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు





**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, అక్టోబర్ 21**
విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, మంగళవారం పాలకుర్తి క్యాంపు ఆఫీస్ లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, జనగామ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండీ మదార్, పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ నాయకులు జోగు కృష్ణ, సాయిరాం తదితర నేతలు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవలే తండ్రి అయిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ నాయకులు జోగు కృష్ణ ను పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

# ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

⊙ బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ
⊙ అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం
⊙ రియాజ్ ఎ న్కౌంటర్పై విచారణ
⊙ ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్కు పరామర్శ

**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్,అక్టోబర్21**
ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు.ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి.

# పద్మశాలి వనభోజనాల పోస్టర్ ఆవిష్కరించిన వైద్యం రాజగోపాల్

**కరపత్రం ప్రతినిధిచీఫ్ బ్యూరో, అక్టోబర్ 21**



పద్మశాలి పరపతి సంఘాల చేసి కో-కన్వీనర్ వైద్యం రాజగోపాల్, చిందం సుధీర్ జులైవాడ పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు , ఈరోజు పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు ఆఫీస్ లో కార్తీక మాస సామూహిక వన భోజనం పోస్టర్ ను పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు అధ్యక్షుడు తౌటం విజేందర్, ప్రధానకార్యదర్శి బింగి శ్రీనివాస్, కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ మరియు కార్యవర్గ సభ్యుడు బింగి అనిల్ కుమార్ లతో పోస్టర్ ను విడుదల చేసినారు , ఈ కార్యక్రమంలో వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ.. కార్తీక మాస సామూహిక వన భోజనం హన్మకొండ శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణములో నవంబర్ 9 వ తేదీ ఉదయం 8.30 నుండి సాయంత్రం 6.30 వరకు ప్రతి పద్మశాలి పరపతి సంఘం నుండి అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయగలరని మనవి చేసినారు, తదుపరి పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు ప్రధానకార్యదర్శి బింగి శ్రీనివాస్ మాట్లాడుతూ హన్మకొండ లో పద్మశాలి పరపతి సంఘాల ఆధ్వర్యములో జేఏసీ ఏర్పాటు చేసి కార్తీక మాస సామూహిక వన భోజనం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమము అని ఈ కార్యక్రమం ను మా పద్మశాలి పరపతి సంఘం తరుపున అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేస్తామని తెలిపినారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం అక్టోబరు 22 2025

# అమరవీరుల దినోత్సవ సందర్భంగా అమరులకు నివాళులను అర్పించిన వెల్దుర్తి ఎస్ఐ రాజు

**-పోలీస్ శాఖ సిబ్బంది**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 21**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎస్సై రాజు పోలీస్ శాఖ సిబ్బంది పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ పోలీసు అమర వీరుల సేవలను స్మరించుకొని, దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలు మరువలేవని నేటి సమాజంలో ఎటువంటి అరాచకాలు జరిగిన పోలీస్ స్టేషన్కు వచ్చి వారికి ఉన్నటువంటి సమస్యలను తీర్చాలని ఫిర్యాదులు చేసినటువంటి వారికి తగు న్యాయం చేయగలిగే శాఖ పోలీస్ సిబ్బందినని ఆయన పేర్కొన్నారు నేటి సమాజంలో జరుగుతున్నటువంటి అరాచకాలను తగినటువంటి సమయాలలో పరిష్కారం చేసేందుకు పోలీస్ శాఖ సిబ్బంది ముందు ఉంటుందని నేడు చట్టరీత్యా పరమైన చర్యలకు అనుగుణంగా వ్యవహరించకుండా చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టం తగు చర్యలు తీసుకుంటుందని నేటి




సమాజంలో న్యాయం అన్యాయం పరిష్కరించేది పోలీస్ శాఖ సిబ్బందినని అమరవీరులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అమరవీరులైన పోలీస్ శాఖ సిబ్బంది అని అందుకే మంగళవారం నాడు అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారికి నివాళులు అర్పించడం జరిగిందని వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఎటువంటి సమస్యలు ఉన్న వారి దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి వారికి తగు న్యాయం చేస్తామని ఆయన తెలియజేశారు ఆధునిక కాలానుసారం ప్రతి వారికి వాహనం లేనటువంటి వ్యక్తి లేరని వారి యొక్క వాహనాన్ని నడిపినటువంటి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేగం కాదు ముఖ్యం ప్రాణం అని ఆయన తెలియజేశారు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని వాహనదారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు ప్రతి వాహనదారులు వారి యొక్క వాహనానికి సంబంధించినటువంటి పత్రాలను భద్రంగా వారి వెంటనే పెట్టుకోవాలని వాహనానికి సంబంధించిన పత్రాలు లేకపోతే వాహన దారునిపై కేసు నమోదు చేయడమే కాకుండా వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు
6

# కలుషిత నీరు రావడంతో ప్రజలకు వ్యాధులు

**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 21**
ముత్తారం మండలం పోతారం గ్రామంలో 1వ వార్డు ఎస్సీ కాలనీకి వాటర్ ట్యాంక్ నుండి డైరెక్టుగా ఎస్సీ కాలానికి వచ్చే మధ్యలో గేట్ వాల్ వద్ద నీటి నిలువతో నీరు కలుషితమై ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని వివిధ రోగాల బారిన చిన్న పిల్లలు వృద్ధులు అందరూ ఈ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్న గ్రామ అధికారి పట్టించుకోవడ0లేదని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ఖండించారు కాబట్టి ముత్తారం మండల నాయకులు చొరవ తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం







**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**
**- నివాళులు అర్పించి,అమరుల కుటుంబ సభ్యుల పరామర్శ**
**- ఘనంగా అమరవీరుల సంస్మరణ దినం**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించి, అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి ఎస్పీ నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 8 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని, దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.
ఈ కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఎస్పీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. పోలీస్ అమరవీరులను స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, 2%ని% రన్,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి, శ్రీనివాస్, నటేష్,ఆర్.ఐ రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మన్నే వారి జలాల్పూర్ శ్రీకాళికామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**కరపత్రం ప్రతినిధి వెల్లుర్తి మాసాయిపేట అక్టోబర్ 21**
మెదక్ జిల్లావెల్దుర్తి మండలం మన్నె వారి జలాల్ పూర్ గ్రామంలోని శ్రీ కాళికామాత దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం అమావాస్య పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. రంగురంగుల పూలమాలలు పట్టు వస్త్రాలతో అమ్మవారిని అందంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ వ్యవస్థాపకుడు కావేరి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు రామారావు అమ్మవారికి అభిషేకం అలంకరణ దాతలుగా ముందుకు వచ్చిన నందు అరుణ జనార్దన్ రెడ్డి కమిటీ మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం








**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 21:**
శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్జి వన్ జిఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని, ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిపిఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
2

# ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించే విధంగా పోలీస్ శాఖ సిబ్బంది ఉండాలి



**- పోలీస్ అమరవీరుల దినోత్సవంలో అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన**
**- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 21**
మెదక్ జిల్లా తూప్రాం పట్టణంలోని ప్రజలతో మమేకమై సేవలు అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల పరమ ధ్యేయమని ఆయన అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తా లోని కీర్తిశేషులు డీఎస్పీ బాలసుబ్రమణ్యం గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తితో ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజల సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంకట మధుసూదన్ రావు, ఎస్. కే. సత్తార్ లు పాల్గోని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ ఐ 2 యాదగిరి, మనోహరాబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్, వెల్దుర్తి ఎస్ ఐ రాజు, ఎస్ఐ జ్యోతి, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.